www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

# సిరి

శనివారం

21-03-2026


సంపుటి (Volume) : 2

సంచిక (Issue) 90

People's Voice వార్తపత్రిక

MEDAK, SANGAREDDY, SIDDIPET

పేజీలు : 10



# మంజీరా నదిలో నీటి కాలుష్యం

- పెద్ద సంఖ్యలో మృతిచెందిన చేపలు
- మత్స్యకారుల జీవనాధారం ప్రమాదంలో

3

హత్నూర, మార్చి 20,(సిరి న్యూస్) సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం లో ప్రవహించే మంజీరా నది బోరపట్ల సమీపంలో కాలుష్యంతో కలుషితమై, పెద్ద సంఖ్యలో చేపలు మృతి చెందడం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. నది ఒడ్డున, నీటి పైభాగంలో తేలుతున్న మృత చేపలు ఈ ప్రాంతంలో పర్యావరణ సంక్షోభాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి.





# విద్యార్థులకు మెనూ పాటించాలి

- నిర్లక్ష్యం వహించకూడదు
- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్
- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన అదనపు కలెక్టర్ నగేష్

2



# అల్లా దయతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలి

- ఈద్-ఉల్-ఫితర్ పవిత్ర రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

5

సిద్దిపేట మార్చి 20( సిరి న్యూస్)ఈద్-ఉల్-ఫితర్ (పవిత్ర రంజాన్) పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు శుభాకాంక్షలు తెలిపారు.



# ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- ఈ బడ్జెట్ తో ఒరిగింది ఏమీ లేదు
- గత మూడు సంవత్సరాల నుంచి ఇదే బడ్జెట్ ఉంది
- బడ్జెట్ లో నియోజకవర్గ అభివృద్ధికి ఏమీ లేదు
- ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

3



# రామయంపేటలో ఏబీవీపీ విద్యార్థుల ఆందోళన

- ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను తగలబెట్టకుండా అడ్డుకున్న పోలీసులు
- కొద్దిసేపు ఉద్రిక్తత



2



# రోడ్డుపైన బతుకుదెరువు ప్రమాదంలో జీవితం

- పొట్టకూటి కోసం ప్రాణాలతో పోరాటం
- ప్రమాదం జరుగుతాయని తెలిసిన ప్రత్యామ్నాయ స్థలం లేక రోడ్డుపైనే జీవితం
- ప్రతిరోజు ట్రాఫిక్ మధ్య జీవనం అభివృద్ధి కాదు అది ప్రమాదం
- మానవతా దృక్పథంతో సమస్య పరిష్కరించాలి
- ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోండి
- సురక్షిత స్థలం కోసం గుమ్మడిదల మున్సిపాలిటీ పాలకవర్గానికి కూలీల వినతి
- గుమ్మడిదల మున్సిపాలిటీ పాలకవర్గం స్పందించక పోతే పోయే ప్రాణాలకు బాధ్యులు ఎవరు

4

నిత్యం రహదారులపై ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ ప్రమాదాలలో ప్రయాణికులతో పాటు వాహనదారులు కూడా ప్రాణాలు కోల్పోతున్నారు. అయినప్పటికీ అధికారుల్లో మాత్రం ఎలాంటి చలనం కనిపించడం లేదు. ప్రాణాలు పోయిన తర్వాత అవి తిరిగి రావన్న విషయం తెలిసినా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఆందోళన కలిగిస్తోంది. పురపాలక కేంద్రం గుమ్మడిదల బస్టాండ్ వద్ద అడ్డా కూలీలు నిత్యం పనుల కోసం ప్రధాన రహదారిపై ఎదురుచూస్తున్నారు. ఈ సమయంలో వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండడంతో ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ప్రమాదం జరిగిన తర్వాత ప్రాణాలు తిరిగి రావన్న విషయం పురపాలక సంఘం పాలకవర్గానికి, అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలిసినా చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. (సిరి న్యూస్, గుమ్మడిదల)

# జిల్లాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలు దిశగా కీలక అడుగు

- సిబ్బందికి శిక్షణ కార్యక్రమం
- జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య

**సంగారెడ్డి, మార్చి 20 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలుకు శ్రీకారం చుట్టగా, సంబంధిత సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రోగుల పూర్తి వైద్య వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేసే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. జిల్లాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలుకు సంబంధించి డాటా ఎంట్రీ ఆపరేటర్లు, మెడికల్ ఆఫీసర్లు, స్పెషలిస్ట్ డాక్టర్లకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం సంగారెడ్డి జిల్లా మెడికల్ కళాశాల కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, సంగారెడ్డి డివిజన్‌లో పైలెట్ ప్రాజెక్టుగా డిజిటల్ హెల్త్ ప్రొఫైల్‌ను ప్రారంభిస్తున్నామని, జీజీహెచ్, జోగిపేట్, పటాన్చెరు ఏరియా ఆసుపత్రులు, సదాశివపేట సీహెచ్సీతో పాటు సంగారెడ్డి డివిజన్ పరిధిలోని 15 పీహెచ్సీలలో సోమవారం నుంచి ఈ ప్రాజెక్ట్ అమలుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని సూచించారు. సంబంధిత సిబ్బంది తమ సిస్టమ్స్, మొబైల్ ఫోన్లలో అవసరమైన సాఫ్ట్‌వేర్ లేటెస్ట్ వెర్షన్‌లో ఉందో లేదో ముందుగానే పరిశీలించాలని, అందరికీ లాగిన్ సదుపాయం ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఇంటర్నెట్ సౌకర్యం లేని చోట వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోగి ఆసుపత్రికి వచ్చిన మొదటి దశ నుంచి చికిత్స పూర్తయ్యే వరకు ఓపీ, మెడికల్ ఆఫీసర్, ల్యాబ్, ఫార్మసీ తదితర విభాగాల్లో రోగి వైద్య చరిత్రను డిజిటల్ రూపంలో నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించాలన్నారు. జిల్లాలో అమలు చేయనున్న ఈ పైలెట్



ప్రాజెక్టును విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్ఓ వసంతరావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, డాక్టర్ శశాంక్, స్పెషలిస్ట్ డాక్టర్లు, మెడికల్ ఆఫీసర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ పాటించాలి

- నిర్లక్ష్యం వహించకూడదు
- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్
- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన అదనపు కలెక్టర్ నగేష్



**టేక్మాల్, మార్చి 20: సిరి న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని తప్పనిసరిగా అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ విభాగాలను తనిఖీ చేసి, క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు. కేజీవీబీ పాఠశాల ఆకస్మిక తనిఖీ మండల కేంద్రంలోని కేజీవీబీ పాఠశాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని స్టోర్ రూమ్, కిచెన్ షెడ్లను పరిశీలించి, నిల్వ ఉన్న సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: విద్యార్థులకు మెనూ అమలులో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదు. నాణ్యమైన భోజనంతో పాటు, ఉచిత విద్యను సమర్థవంతంగా అందించాలి పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించాలి.

## రైతులకు సేవలు.. గ్యాస్ నిల్వలపై సమీక్ష

అనంతరం టేక్మాల్‌లోని ఆగ్రో సేవ కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్, అక్కడి స్టాక్ రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. రైతులకు అవసరమైన ఎరువులు, పురుగుమందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని, ముఖ్యంగా యూరియా పంపిణీలో జాప్యం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తర్వాత స్థానిక గ్యాస్ గోదామును తనిఖీ చేశారు. జిల్లాలో సరిపడా గ్యాస్ సిలిండర్ల నిల్వలు ఉన్నాయని, వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఎవరైనా కృత్రిమ కొరతను సృష్టించి వినియోగదారులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పర్యటనలో తాసిల్దార్ తులసి రామ్, మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ సిబ్బంది ఉన్నారు.



# రామయంపేటలో ఏబీవీపీ విద్యార్థుల ఆందోళన

ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను తగలబెట్టకుండా అడ్డుకున్న పోలీసులు.. కొద్దిసేపు ఉద్రిక్తత





**రామాయంపేట, మార్చి 20 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖను నిర్వీర్యం చేస్తుందని ఏబీవీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతోకాలంగా ఫీజ్ రియంబర్స్మెంట్ డబ్బులు రాక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ బస్టాండ్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిం చారు. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు రావలసిన 9,500 కోట్ల ఉపకార వేతనాలు విడుదల చేయాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.




## రామాయంపేటలో బాంబు స్క్వాడు తనిఖీలు....

రామాయంపేట మండల కేంద్రంలోని ఈద్గా వద్ద శుక్రవారం బాంబు స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. శనివారం పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్న నేపథ్యంలో ఎస్సై బాలరాజు ఆధ్వర్యంలో బాంబు స్క్వాడ్ బృందం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా ఈ తనిఖీలు నిర్వహించినట్టు ఎస్సై బాలరాజు తెలిపారు.



# మంజీరా నదిలో నీటి కాలుష్యం

- పెద్ద సంఖ్యలో మృతిచెందిన చేపలు
- మత్స్యకారుల జీవనాధారం ప్రమాదంలో



**హత్నూర, మార్చి 20,(సిరి న్యూస్)** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం లో ప్రవహించే మంజీరా నది బోరపట్ల సమీపంలో కాలుష్యంతో కలుషితమై, పెద్ద సంఖ్యలో చేపలు మృతి చెందడం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. నది ఒడ్డున, నీటి పైభాగంలో తేలుతున్న మృత చేపలు ఈ ప్రాంతంలో పర్యావరణ సంక్షోభాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి.

### చేపల మృతి – కాలుష్యమే కారణమా?

స్థానికుల ప్రకారం, ఇటీవలి రోజులుగా నది నీటి రంగు మారడం, దుర్వాసన రావడం గమనించబడింది. అనధికారికంగా వదులుతున్న మురుగునీరు, రసాయన వ్యర్థాలు, కాలువల ద్వారా చేరుతున్న చెత్త



కారణంగా నీటిలో ఆక్సిజన్ స్థాయిలు తగ్గిపోవడం వల్ల చేపలు మృతి చెందుతున్నాయని అనుమానం వ్యక్తమవుతోంది.

ఇలాంటి ఘటనలు గతంలో ఇతర చెరువుల్లో కూడా నమోదయ్యాయి. కాలుష్యం, మురుగునీరు, రసాయన వ్యర్థాలు కలిసినప్పుడు నీటిలో ఆక్సిజన్ తగ్గి చేపలు పెద్ద ఎత్తున చనిపోతాయని నిపుణులు చెబుతున్నారు.

### మత్స్యకారుల ఆవేదన



మంజీరా నదిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారు.

"చేపలే మా బతుకు... ఇప్పుడు అవే చనిపోతే మా పరిస్థితి ఏమవుతుంది?" అని వారు వేదన వ్యక్తం చేస్తున్నారు.

మార్కెట్‌లో చేపలు అమ్మలేక ఆదాయం కోల్పోయామని, అప్పులపాలవుతున్నామని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుట్టు ప్రక్కల కెమికల్ పరిశ్రమలు

### పర్యావరణానికి ముప్పు



నీటి కాలుష్యం కేవలం చేపలకే కాకుండా మొత్తం జీవవ్యవస్థకు ముప్పు కలిగిస్తుంది. దీని ప్రభావం:

నీటి జీవుల నాశనం

పశువులు, పక్షులకు ప్రమాదం

తాగునీటి నాణ్యతపై ప్రభావం

ప్రజల ఆరోగ్యంపై దీర్ఘకాలిక సమస్యలు

దేశవ్యాప్తంగా జరిగిన పరిశోధనల ప్రకారం, కాలుష్యం కారణంగా చేపల సంఖ్య భారీగా తగ్గిపోయింది.

### అధికారుల నిర్లక్ష్యమా? స్థానికులు ఆరోపిస్తున్నదేమిటంటే:

కాలుష్యంపై అధికారులు సమయానికి స్పందించటం లేదు.

పరిశ్రమలు, కాలువలపై పర్యవేక్షణ లోపించింది

శుద్ధి కేంద్రాలు సక్రమంగా పనిచేయడం లేదు

ఇలాంటి నిర్లక్ష్యం కారణంగానే నదులు కాలుష్యానికి గురవుతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు.

తక్షణ చర్యల అవసరం

పర్యావరణ నిపుణులు సూచిస్తున్న చర్యలు:

కాలుష్య మూలాలను గుర్తించి వెంటనే నిలిపివేయాలి

నీటి నమూనాలను పరీక్షించి నివేదిక విడుదల చేయాలి

మత్స్యకారులకు తక్షణ పరిహారం ఇవ్వాలి

నదిని శుద్ధి చేసే చర్యలు చేపట్టాలి

### ముగింపు

మంజీరా నది కాలుష్యం ఒక సాధారణ సమస్య కాదు... ఇది వేలాది కుటుంబాల జీవనాధారాన్ని దెబ్బతీసే సంక్షోభం. ఇప్పటికైనా అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోకపోతే, ఈ నది భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది. "నది కాపాడితేనే జీవనం కాపాడినట్టే" అనే విషయాన్ని గుర్తుంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- ఈ బడ్జెట్ తో ఒరిగింది ఏమీ లేదు
- గత మూడు సంవత్సరాల నుంచి ఇదే బడ్జెట్ ఉంది
- బడ్జెట్ లో నియోజకవర్గ అభివృద్ధికి ఏమీ లేదు
- ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



**నర్సాపూర్ మార్చి 20 (సిరి న్యూస్)** తెలంగాణ ప్రభుత్వంలో మంత్రి బట్టు విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ పై శుక్రవారం ఎమ్మెల్యే సునీతా రెడ్డి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆరు గ్యారంటీల పథకాలను వంద రోజులలో అమలు చేస్తామని ప్రజలను మభ్య పెట్టింది అని ఈ బడ్జెట్ లో అనుకున్నంత కేటాయించలేరని మొదటి సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్ మూడోసారి కూడా అదే బడ్జెట్ ప్రవేశ పెట్టారని అన్నారు ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇస్తామంటే జక్కపల్లి గ్రామంలో 25 ఎకరాలు కేటాయించామని ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని డిగ్రీ, పిజి కాలేజ్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ,ఇంటర్మీడియట్ విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ ఇస్తామని అంటున్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేశామని దీన్ని ఇప్పుడు ఏదో కొత్తగా చేస్తున్నట్టు చెపుతున్నారు పిల్లలకు పౌష్టికాహారం అందించాలని గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరగకుండా చూడాలని .SC, ST, BC, మైనార్టీ వర్గాలకు ప్రతి సంవత్సరం ₹20,000 కోట్లు కేటాయిస్తామని ప్రతి కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అలాగే రాజీవ్ యువ వికాసం పథకం పేరుతో బడ్జెట్ కేటాయించి, దరఖాస్తులు తీసుకున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్కరికి కూడా లబ్ధి అందించలేదు. 500 కి గ్యాస్ సిలిండర్ ,మహిళలకు 2500 వృద్ధులకు 4000 పించన్, మహిళ స్వయం సంఘాలకు వడ్డీ లేని రుణం, నిరుద్యోగ భృతి , ఉద్యోగ నియామకాలు, రైతు బీమా, రైతు భరోసా, విద్యార్థులకు స్కాలర్షిప్, ప్రతి నియోజకవర్గ అభివృద్ధికి ఐదు కోట్లు వంటి అంశాలకు బడ్జెట్ లో కేటాయించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పడమే తప్ప చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ప్రజల పక్షాన బి ఆర్ ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు






# రోడ్డుపైన బతుకుదెరువు ప్రమాదంలో జీవితం

- పొట్టకూటి కోసం ప్రాణాలతో పోరాటం
- ప్రమాదం జరుగుతాయని తెలిసిన ప్రత్యామ్నాయ స్థలం లేక రోడ్డుపైనే జీవితం
- ప్రతిరోజు ట్రాఫిక్ మధ్య జీవనం అభివృద్ధి కాదు అది ప్రమాదం
- మానవతా దృక్పథంతో సమస్య పరిష్కరించాలి
- ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోండి
- సురక్షిత స్థలం కోసం గుమ్మడిదల మున్సిపాలిటీ పాలకవర్గానికి కూలీల వినతి
- గుమ్మడిదల మున్సిపాలిటీ పాలక వర్గం స్పందించకపోతే పోయే ప్రాణాలకు బాధ్యులు ఎవరు




**(సిరి న్యూస్, గుమ్మడిదల)** నిత్యం రహదారులపై ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ ప్రమాదాలలో ప్రయాణికులతో పాటు వాహనదారులు కూడా ప్రాణాలు కోల్పోతున్నారు. అయినప్పటికీ అధికారుల్లో మాత్రం ఎలాంటి చలనం కనిపించడం లేదు. ప్రాణాలు పోయిన తర్వాత అవి తిరిగి రావన్న విషయం తెలిసినా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఆందోళన కలిగిస్తోంది. పురపాలక కేంద్రం గుమ్మడిదల బస్టాండ్ వద్ద అడ్డా కూలీలు నిత్యం పనుల కోసం ప్రధాన రహదారిపై ఎదురుచూస్తున్నారు. ఈ సమయంలో వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండడంతో ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ప్రమాదం జరిగిన తర్వాత ప్రాణాలు తిరిగి రావన్న విషయం పురపాలక సంఘం పాలకవర్గానికి, అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలిసినా చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రధాన రహదారిపై అడ్డా కూలీలు

మండల కేంద్రం గుమ్మడిదలలో వ్యవసాయ పనులతో పాటు పరిశ్రమలలో చిన్నపాటి పనుల కోసం ప్రతిరోజూ వందలాది మంది కూలీలు చేరుకుంటున్నారు. ఏదైనా వాహనం రోడ్డుపై ఆగగానే ప్రమాదాన్ని పట్టించుకోకుండా గుంపులుగా రోడ్డుమీదకు రావడం జరుగుతోంది. దీంతో ఎదురుగా వచ్చే వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు పెరుగుతున్నాయి. ఈ విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం విచారకరం అని స్థానికులు చెబుతున్నారు. ప్రమాదం జరిగితే భారీగా ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## భారీ ప్రాణ నష్టానికి అవకాశం

ఇటీవల జరిగిన ప్రమాదాల్లో పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటుచేసుకున్నాయి. అలాంటి సంఘటనలు జరుగుతున్నప్పటికీ గుమ్మడిదల బస్టాండ్ వద్ద పరిస్థితి మారడం లేదు. ముఖ్యంగా ఉదయం సమయంలో అడ్డా కూలీలు రోడ్డుపైనే నిలబడి పనుల కోసం వేచి ఉండడం ప్రమాదకరంగా మారుతోంది. ఈ పరిస్థితిలో ఏదైనా ప్రమాదం జరిగితే పదుల సంఖ్యలో ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉంది. కాబట్టి ముందస్తు జాగ్రత్త చర్యలుగా అధికారులు వెంటనే స్పందించి రహదారిపై ఉన్న అడ్డా కూలీల స్థలాన్ని మార్చాలని స్థానికులు కోరుతున్నారు.







# కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీలో రామాయంపేటకు పెద్దపీట

- మున్సిపాలిటీలో ముగ్గురు -మండలంలో ఇద్దరికీ పదవులు





**రామాయంపేట, మార్చి 20 (సిరి న్యూస్)** గురువారం ఉగాది సందర్భంగా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీలో (DCC) రామాయంపేట మండలంకు పెద్దపీట వేశారు. 61 మంది సభ్యులతో జిల్లా కాంగ్రెస్ కమిటీని విస్తరిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఒక లేఖను విడుదల చేశారు. రామాయంపేట మున్సిపాలిటీకి చెందిన మాజీ కౌన్సిలర్లు దేమే యాదగిరి, చింతల యాదగిరిలకు జిల్లా ఉపాధ్యక్షు పదవి కేటాయించారు, మండల పరిధిలోని కోనాపూర్ గ్రామానికి చెందిన సిద్ధిరాములు కు జిల్లా ఉపాధ్యక్ష పదవిని కట్టబెట్టారు, అక్కన్నపేట గ్రామానికి చెందిన ఒగ్గు కుమార్ సాగర్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. మున్సిపాలిటీ కి చెందిన సీనియర్ నాయకుడు పోచమ్మల గణేష్ ను జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ రామా యంపేట మండలంకు పెద్దపీట వేయడంపై హర్షం వ్యక్తం చేశారు. తమపై నమ్మకంతో పదవులు అప్పగించిన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, రామాయంపేట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ చిట్కుల మైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన రామాయంపేట మాజీ కౌన్సిలర్ దేమె యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గార్ల ఆధ్వర్యంలో చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, ఎమ్మెల్యే శ్రీ మైనంపల్లి రోహిత్ రావ్, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తు, వారి అడుగుజాడల్లో పార్టీని మరింత పటిష్టం చేయడానికి కృషి చేస్తానని దేమె యాదగిరి తెలిపారు.




# శ్రీ పరాభవ నామ సంవత్సరం ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి - పటాన్ చెరులో ఘనంగా పంచాంగ శ్రవణం

**పటాన్ చెరు, మార్చి 20, (సిరి న్యూస్):** తెలుగు ప్రజల తొలి పండుగ ఉగాది శ్రీ పరాభవ నామ సంవత్సరం ప్రజల జీవితాల్లో నూతన కాంతి వెలుగులు నింపాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అభిలాషించారు. ఉగాది పర్వదినం పురస్కరించుకొని గురువారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని చైతన్య నగర్ హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణం కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు రాశి ఫలాలను వివరించారు. మినీ ఇండియాగా పేరు పొందిన పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరికీ శ్రీ పరాభవ నామ సంవత్సరం విజయాలు, అష్టఐశ్వర్యాలు కలిగించి సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలందరికీ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# అల్లా దయతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలి

**ఈద్-ఉల్-ఫితర్ పవిత్ర రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు-మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



**సిద్దిపేట మార్చి 20( సిరి న్యూస్)**ఈద్-ఉల్-ఫితర్ (పవిత్ర రంజాన్) పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ గొప్ప మాసంలో కఠోర ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద గొప్ప పండుగల్లో ఒకటి రంజాన్ అని కొనియాడారు. చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని అన్నారు.ఈ పవిత్ర మాసం దీక్షలు , ప్రేమ, దయ సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని పేర్కొన్నారు.గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని అన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అల్లా దయతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నాను ఆయన అన్నారు.ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమని పేర్కొన్నారు.కుల మతాలకతీతంగా ఒకరి పండుగలను మరొకరు సోదర భావంతో కలిసిమెలిసి జరుపుకునే సంస్కృతి మన తెలంగాణ వారిది అని అన్నారు.ముస్లిం సోదరులు చేసే ప్రార్ధనలు సఫలం కావాలని, అల్లాహ్ దీవెనలతో రాష్ట్ర ప్రజలకు సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు.

# ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్



**మెదక్ ప్రతినిధి, మార్చి20(సిరి న్యూస్)** పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం లకు,నియోజకవర్గ ప్రజలకు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పవిత్ర మాసం మనుషుల మధ్య సౌహార్ధం, సహనం, సేవాభావం, దాతృత్వం వంటి గొప్ప విలువలను పెంపొందించే పవిత్ర కాలమని ఆయన పేర్కొన్నారు. రంజాన్ నెలలో ముస్లిం సోదరులు ఆచరించే ఉపవాస దీక్షలు మనిషిలో ఆత్మ నియంత్రణను పెంపొందించడమే కాకుండా, సమాజంలో సమానత్వ భావనను బలపరుస్తాయని అన్నారు. పేదవారికి సహాయం చేయడం, పరస్పరం ప్రేమాభిమానాలు పెంచుకోవడం ద్వారా సమాజంలో ఐక్యత మరింత బలపడుతుందని ఆయన ఆకాంక్షించారు.ఈ పవిత్ర పండుగ ప్రతి ఇంటిలో ఆనందం, ఆరోగ్యం, శాంతి నింపాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని ఎమ్మెల్యే రోహిత్ రావ్ ప్రార్థించారు. రాష్ట్ర ప్రజలందరూ ఐకమత్యంతో ముందుకు సాగుతూ అభివృద్ధి పథంలో నడవాలని ఆయన కోరారు.

# సంగారెడ్డి జిల్లా ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు

- సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి మార్చ్,20(సిరిన్యూస్)** సంగారెడ్డి జిల్లా,నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులకు పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాస దీక్షలు, ఆధ్యాత్మిక సాధనతో కూడిన రంజాన్ పర్వదినం సమాజంలో శాంతి, సౌహార్దం, సోదరభావాన్ని పెంపొందిస్తుందని ఆయన పేర్కొన్నారు. రంజాన్ మాసం మనలో సేవా భావాన్ని, పరస్పర సహకారాన్ని పెంపొందించే పవిత్రమైన కాలమని ఆయన అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పండుగను ఆనందంగా జరుపుకోవాలని, ప్రేమతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రంజాన్ పర్వదినం ప్రతి ఇంటిలో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యాన్ని నింపాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే, సంగారెడ్డి ప్రజలందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఐక్యత మరింత బలపడాలని ఆయన ఆకాంక్షించారు.

# బడ్జెట్ లో విద్యా రంగానికి కేటాయింపుల పెంచాలి



**మెదక్ ప్రతినిధి, మార్చి20(సిరిన్యూస్)** తెలంగాణ (202627)బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి కేటాయింపులు నిరాశాజనకంగా ఉన్నాయని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) మెదక్ జిల్లా అధ్యక్షులు కొంగోటి యాదగిరి,పి. వెంకట్రామి రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పి. రెడ్డి లు విమర్శించారు.శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణ అసెంబ్లీలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 3,24,234 కోట్ల బడ్జెట్ లో విద్యారంగానికి 26,674 కోట్లు మాత్రమే కేటాయింపులు చేశారని అన్నారు. అంటే మొత్తం బడ్జెట్ లో కేవలం (8.22శాతం ) మాత్రమేనని అన్నారు.రాష్ట్రంలో ఉద్యోగుల, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లుల విలువ దాదాపు 11000 కోట్ల రూపాయల వరకు ఉందని వీటి గురించి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో ఎలాంటి కేటాయింపులు చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ నిధులు సుమారు రూ 8500 కోట్లు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. వీటి విడుదల గురించి ప్రభుత్వం ఏమి పట్టనట్లు వ్యహరించడం సరి కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్ట్ లో విద్యారంగానికి 15శాతం కేటాయింపులు చేస్తామని ప్రకటించిందని, తాజాగా ఆకునూరి మురళి చైర్మన్ గా ఉన్న తెలంగాణ విద్యా కమిషన్ విద్యా రంగానికి 18శాతం నిధులు ఇవ్వాలని సిఫార్సు చేసిందని,గతంలో ప్రొఫెసర్ కొఠారి కమిషన్ విద్యారంగానికి 30శాతం నిధులు రాష్ట్ర బడ్జెట్ లో కేటాయింపులు చేయాలని సూచిందని అన్నారు. కానీ తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ తన పార్టీ మానిఫెస్ట్ లో ప్రకటించినట్లుగా కానీ, తానే నియమించిన కమిటీ ఇచ్చిన సిఫార్సులను కూడా అమలు చేయకపోవడం విద్యా రంగం పట్ల తన చిత్తశుద్ధిని, ప్రభుత్వ వైఖరినీ తేటతెల్లం చేస్తుందని అన్నారు. దేశ భవిష్యత్ ను నిర్మించే విద్యారంగానికి తక్కువ కేటాయింపులు చేయడం అన్యాయమన్నారు. ప్రతిపాదిత బడ్జెట్ కేవలం జీతాలు, వేతనాలు, పెన్షన్ల చెల్లింపుల కోసమే సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల సంక్షేమం, అభివృద్ధి కోసం, విశ్వవిద్యాలయాల అభివృధి కోసం, విద్యా సంస్థల ఆధునిక అభివృధి కోసం ఎటువంటి నిధులు బడ్జెట్ లో కేటాయించకపోవడం ప్రభుత్వం యొక్క తీవ్ర బాధ్యతారాహిత్యం ను తెలుపుతుందని అన్నారు. తక్షణమే బడ్జెట్ ప్రతిపాదనలకు సవరణలు చేసి విద్యారంగానికి కనీసం 20% -30 శాతం నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యా వేత్తలు కూడా బడ్జెట్ పెంపుదల కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రతిపాదనలకు సవరణ చేసి అధిక నిధులు కేటాయించాలనీ డిమాండ్ చేశారు. లేనియెడల విద్యా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## యూరియా,గ్యాస్ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు

▪ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్




**పాపన్నపేట్ మార్చ్ 20 (సిరి న్యూస్)** యూరియా, గ్యాస్ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శుక్రవారం పాపన్నపేట మండల కేంద్రంలోనీ రైతు అగ్రో సెంటర్ ను, ప్యాక్స్ యూరియా స్టాక్ వివరాలను, గ్యాస్ గోదామును పరిశీలించారు. ఎరువులు మందులు రికార్డులను, గ్యాస్ బుకింగ్ రికార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎలాంటి ఎరువులు, మందులు, గ్యాస్ కొరత లేదని స్పష్టం చేశారు. గ్యాస్ గాని, ఎరువులు మందుల గురించి కృత్రిమ కొరత సృష్టిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు, వినియోగదారులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ లో విద్యకు మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సింది



**మెదక్ ప్రతినిధి, మార్చి20(సిరిన్యూస్)** గత బడ్జెట్ లో కేటాయించిన దానికంటే విద్య కోసం బడ్జెట్ కేటాయింపులు స్వల్పంగా పెరిగినప్పటికీ విద్యా ప్రయోజనాల కోసం అవి సరిపోవని టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు మెంగర్తి ప్రణీద్ కుమార్ అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ బడ్జెట్లో విద్య కోసం 15శాతం కేటాయింపులు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించినప్పటికీ ఆ స్థాయిలో కేటాయింపులు జరగకపోవడం నిరాశకు గురిచేసిందన్నారు. మరో వైపు ప్రభుత్వ ఉద్యోగులకు నగదు రహిత చికిత్స కోసం బడ్జెట్ కేటాయింపులు చేస్తూ డిజిటల్ కార్డులు అందిస్తామని ప్రకటన చేయడం శుభ సూచకమన్నారు. విద్యార్థులకు అల్పాహారం అందించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు.కానీ అల్పాహారం మరియు మధ్యాహ్న భోజన ఏర్పాట్ల కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి, ఉపాధ్యాయులను కేవలం బోధనకే పరిమితం చేయడం ద్వారా మాత్రమే నాణ్యమైన విద్యను బడుగు బలహీన వర్గాల పిల్లలకు అందించాలననే ప్రభుత్వ ఆకాంక్ష నెరవేరుతుందని అయన అభిప్రాయపడ్డారు.

## బడ్జెట్లో విద్యారంగానికి పెద్ద పీట



**మెదక్ మార్చి,20(సిరిన్యూస్)** రాష్ట్ర అభివృద్ధికి పునాది అయిన విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జాతీయ కన్వీనర్,మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. విద్యారంగానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ ఈ ఏడాది బడ్జెట్లో రూ. 26,674 కోట్ల భారీ కేటాయింపు చేయడం నిజంగా అభినందనీయం అన్నారు.ఈ నిర్ణయం ద్వారా ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి, ఉపాధ్యాయుల నియామకాలు, ఆధునిక సదుపాయాల విస్తరణ వేగవంతం అవుతాయన్నారు.పేద మరియు మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించే దిశగా ఇది ఒక కీలకమైన ముందుడుగన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమం ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం మరియు భవిష్యత్తుపై చూపుతున్న శ్రద్ధకు నిదర్శనం. ఇది విద్యార్థుల హాజరు, ఏకాగ్రత మరియు విద్యా ఫలితాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అదేవిధంగా, దేశంలోనే ప్రత్యేకంగా "ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం"ను ప్రవేశపెట్టి రాష్ట్రంలోని సుమారు 1.15 కోట్ల కుటుంబాలకు భద్రత కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ దూరదృష్టిని ప్రతిబింబిస్తుంది. పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల భీమా అందించడం ద్వారా అనుకోని పరిస్థితుల్లో కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పించబడుతుందని తెలిపారు. ఇలాంటి ప్రజా సంక్షేమానికి అంకితమైన కార్యక్రమాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## బడ్జెట్ లో కార్మిక వర్గానికి మొండి చేయి



**మెదక్ ప్రతినిధి, మార్చి20(సిరి న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ లో కార్మిక వర్గానికి మొండి చేయి చూపారని బిఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు జుబేర్ అహ్మద్ విమర్శించారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చిందని ఇచ్చిన హామీలు నెరవేరాలంటే బడ్జెట్లో నిధులు కేటాయింపు లేకుండా ఏ విధంగా నెరవేరుతాయని ప్రశ్నించారు. ఇప్పటికీ మూడు బడ్జెట్లు ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో ఉద్యోగ కార్మిక వర్గానికి నిధుల కేటాయింపు జరగలేదని ఆశలకు అంగన్ వాడి లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు 18 వేల రూపాయల చొప్పున మధ్యాహ్న భోజన కార్మికులకు వివోఏలకు, ఆర్పి లకు 10000 రూపాయల చొప్పున మున్సిపల్ కార్మికులకు ,కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు 24 వేల రూపాయల చొప్పున అసంఘటిత కార్మికుల సంక్షేమానికి సంక్షేమ బోర్డు ఆటో కార్మికులకు పదివేల రూపాయల భృతి ఇస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు గడిచిన బడ్జెట్ కేటాయింపులు లేకుండా వేతనాలు ఎలా పెరుగుతాయని ప్రశ్నించారు.

## ముస్లిం మైనార్టీలకు రంజాన్ శుభాకాంక్షలు



**మెదక్ ప్రతినిధి, మార్చి20(సిరి న్యూస్)** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని మెదక్ జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులందరికీ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మాసం క్రమశిక్షణ, దాతృత్వం, మత సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. నెల రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు ఆచరించి, ప్రార్థనలు నిర్వహించిన ముస్లిం సోదరులకు ఈ పండుగ ఆనందాన్ని, ఆరోగ్యాన్ని చేకూర్చాలని శుక్రవారం ఒక ప్రకటనలో ఆకాంక్షించారు.

## ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు

▪ మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి



**మెదక్ ప్రతినిధి, మార్చి20(సిరి న్యూస్)**

పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలకు మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు ఎం. పద్మా దేవేందర్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, అల్లా ఆశీస్సులు అందరికీ లభించాలని ప్రార్థించారు. ముస్లింల జీవితాల్లో రంజాన్ పండుగ ఆనందం, శాంతి, వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

## 22న శివయోగి శివాచార్య జన్మదినోత్సవ వేడుకలు

**సదాశివపేట. మార్చి20. (సిరిన్యూస్)** 108 వ శివయోగి శివాచార్య మహాస్వామి 31వ జన్మదినోత్సవ వేడుకలు ఆదివారం నాడు జరుగుతాయని జన్మదినోత్సవ వేడుకలు పాల్గొని స్వామి వారి ఆశీర్వాదాలు పొందాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివయోగి శివచార్య భక్తులు రాష్ట్రంలోనే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి భక్తులు విచ్చేయడం జరుగుతుందన్నారు.

# బడ్జెట్ లో జర్నలిస్టులకు మొండిచేయి



మెదక్ మార్చి20(సిరిన్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో శుక్రవారం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టులకు మొండి చెయ్యి చూపించారని,జర్నలిస్టులకు గత ప్రభుత్వంలో కంటే తాము అధికంగా సంక్షేమం కోసం నిధులు కేటాస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించారని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం( టియూడబ్ల్యూజే హెచ్143)మెదక్ జిల్లా కన్వీనర్ పబ్బతి సురేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన 2026-27 బడ్జెట్ లో జర్నలిస్టుల ఊసే లేదన్నారు.గత ఎన్నికల మ్యానిఫెస్టోలో అదనంగా 100 కోట్లు సంక్షేమ నిధిని కేటాయిస్థాని చెప్పి ప్రస్తుత బడ్జెట్ లో కూడా చిల్లి గవ్వ కేటాయించకపోవడం అన్యాయం అన్నారు. ఇళ్ల స్థలాల ప్రస్తావన చేయక పోవడం, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని జర్నలిస్టుల సంఘాల నాయకులు పలుమార్లు కోరినా హెల్త్ కార్డు సంబంధించిన అంశమే

- సంక్షేమ నిధి ఊసే లేదు
- ఇళ్ల స్థలాల ప్రస్తావన లేనేలేదు
- హెల్త్ స్కీమ్ ముచ్చట అసలే లేదు
- యూడబ్ల్యూజే(హెచ్143) జిల్లా కన్వీనర్ సురేందర్ రెడ్డి

బడ్జెట్ ప్రసంగంలో లేక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. దీనిని బట్టి చూస్తే జర్నలిస్టులకు ఆరోగ్య భద్రతను అందించే జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ను ఈ ప్రభుత్వం శాశ్వతంగా రద్దు చేసిందా అనే అనుమానం కలుగుతుందన్నారు. ఇది తెలంగాణ జర్నలిస్టులకు పూర్తిగా అన్యాయం చేసిన బడ్జెట్ గా తాము భావిస్తున్నామన్నారు.

# విద్యార్థిని పాముకాటుతో మృతి



హత్నూర, మార్చి 20,(సిరి న్యూస్) ఇంటర్ విద్యార్థిని పాము కాటు కు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది.వివరాలకు వెళితే సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామానికి చెందిన మాచునూరి లావణ్య,ఆంజనేయులు దంపతులకు ఇద్దరు కుమార్తెలు సిందుజ 17 పెద్ద కుమార్తె అయిన దౌల్తాబాద్ ప్రైవేటు కళాశాలలో చదువుతుంది.తమ ఇంట్లో గురువారం మధ్యాహ్నం ఎలుకల వల్ల ఏర్పడ్డ రంధ్రం ను బండరాయి పెట్టడానికి ప్రయత్నించగా ఆ రంధ్రం లో ఉన్న సర్పం చేతి వేళ్ళపై కాటు వేసింది.ఎలుక కరిచి నట్టు భావించి పట్టించుకోలేదు.సాయంత్రం నురుగులు కక్కుతూ కింద పడి పోయింది. వెంటనే కుటుంబీకులు సంగారెడ్డి ప్రభుత్వ తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పడం తో అక్కడ నుంచి హైదరాబాద్ ఉస్మానియా తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది.

# పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు అనుమతి లేదు

- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య




సంగారెడ్డి, మార్చి 20 (సిరి న్యూస్): జిల్లాలో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య స్పష్టం చేశారు. నిబంధనలు కచ్చితంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షలను పారదర్శకంగా, కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చీఫ్ సూపరింటెండెంట్లు, ఎంఈఓలు, డిపార్ట్మెంటల్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె దిశానిర్దేశం చేశారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎవరూ మొబైల్ ఫోన్లు తీసుకురావద్దని, కేంద్రంలో ఉన్న సిబ్బంది సహా ఎవరి వద్దా మొబైల్ ఫోన్లు ఉండకూడదని స్పష్టం చేశారు. పరీక్ష ప్రారంభానికి ముందు ప్రతి హాలును క్షుణ్ణంగా పరిశీలించి చూడాలని సూచించారు. అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రానికి ఫ్లయింగ్ స్క్వాడ్లను నియమించి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎలాంటి సంఘటనలు జరిగినా సంబంధిత చీఫ్ సూపరింటెండెంట్, ఎంఈఓలదే బాధ్యత అని స్పష్టం చేశారు. సబ్జెక్ట్ టీచర్లను క్లరికల్ సిబ్బందిగా ఉపయోగించిన్నట్లయితే వారిని వెంటనే రిలీవ్ చేసి ఎస్జీటీ కేడర్ ఉపాధ్యాయులను నియమించాలని ఆదేశించారు. అకాల వర్షాల నేపథ్యంలో ప్రశ్నాపత్రాలు, ఆన్సర్ షీట్లను క్లోజ్డ్ వాహనాలలో సురక్షితంగా తరలించాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకొన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, ఎంఈఓలు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు పాల్గొన్నారు.

# ముస్లిం లకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు



రామాయంపేట, మార్చి 20(సిరి న్యూస్ ) పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం లకు,నియోజకవర్గ ప్రజలకు మెదక్ మాజీ ఎమ్మెల్సీ సేరి సుభాష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఈ పవిత్ర మాసం మనుషుల మధ్య సౌహార్దం, సహనం, సేవాభావం, దాతృత్వం వంటి గొప్ప విలువలను పెంపొందించే పవిత్ర కాలమని ఆయన పేర్కొన్నారు. రంజాన్ నెలలో ముస్లిం సోదరులు ఆచరించే ఉపవాస దీక్షలు మనిషిలో ఆత్మ నియంత్రణను పెంపొందించడమే కాకుండా, సమాజంలో సమానత్వ భావనను బలపరుస్తాయని అన్నారు. పేదవారికి సహాయం చేయడం, పరస్పరం ప్రేమాభిమానాలు పెంచుకోవడం ద్వారా సమాజంలో ఐక్యత మరింత బలపడుతుందని ఆయన ఆకాంక్షించారు.ఈ పవిత్ర పండుగ ప్రతి ఇంటిలో ఆనందం, ఆరోగ్యం, శాంతి నింపాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని మెదక్ మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ప్రార్థించారు. రాష్ట్ర ప్రజలందరూ ఐకమత్యంతో ముందుకు సాగుతూ అభివృద్ధి పథంలో నడవాలని ఆయన కోరారు.

# సమాజంలో ప్రతి ఒక్కరూ ఐక్యతతో ముందుకు సాగాలి




- గ్రామ సర్పంచ్ అవినాష్ కుమార్
- ముస్లింలకు రంజాన్ తోఫాల పంపిణీ
- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన గ్రామ సర్పంచ్ అవినాష్ కుమార్

టేక్మాల్ మార్చ్ 20:సిరి న్యూస్ : రంజాన్ తోఫా అనేది కేవలం ముస్లింలకు ఇచ్చే కానుక మాత్రమే కాదని.. అన్ని మతాలను గౌరవించాల్సిన బాధ్యత ఉంటుందని బోడ్మట్ పల్లి గ్రామ సర్పంచ్ అవినాష్ కుమార్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రోత్సహంతో శుక్రవారం టేక్మాల్ మండలంలోని బోడ్మట్ పల్లి గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో వార్డు సభ్యులతో కలిసి ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అవినాష్ కుమార్ మాట్లాడుతూ. ఎంతో పవిత్రమైన ఈ రంజాన్ మాసం వారి కోరికలను తీర్చే విధంగా అల్లా కనకరించాలని అన్నారు. ముస్లింల ప్రశాంతమైన వాతావరణంలో ఆనందోత్సాహాలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని అలాగే సమాజంలో సోదర భావం ఐక్యత మరింత బలపడాలని సూచించారు. పవిత్రమైన రంజాన్ మాసంలో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేసి ప్రస్తుతం రంజాన్ పండుగ వేడుకలు నిర్వహించుకోబోతున్న ముస్లింలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఉమాకేదారీశ్వర క్షేత్రం 43వ వార్షికోత్సవం



పాపన్నపేట మార్చి 20 (సిరి న్యూస్): మండల పరిధిలోని నాగసానిపల్లిలో కొలువుదీరిన శ్రీ ఉమాకేదారీశ్వర క్షేత్రం 43 వ వార్షికోత్సవం శనివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు సంతాయిపేట రాజశేఖర్ శర్మ తెలిపారు. పరమహంస పరివ్రాజకచార్యులు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామివారి ఆశీస్సులుతో ఆలయ వార్షికోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శనివారం ఉదయం 6 గంటల నుండి 10 వరకు మంటప ప్రవేశం, పుణ్యాహవచనం, 10 నుండి మధ్యాహ్నం 1 వరకు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, కుంకుమార్చన, మంగలహారతి, మంత్రపుష్పం, మహనైవేద్యం, తీర్థ ప్రసాద వితరణ ఉంటుందన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. శ్రీ ఉమాకేదారీశ్వర భక్త బృందం, స్వామివారి శిష్యబృందం, భక్తులు, గ్రామ ప్రజల సహకారంతో ఆలయ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్దఎత్తున ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని, స్వామివారి కృపకు పాత్రులై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అర్చకులు రాజశేఖర్ శర్మ విజ్ఞప్తి చేశారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# పారిశ్రామిక వాడలో ఆనందోత్సాహాల మధ్య ఉగాది వేడుకలు



**గుమ్మడిదల, మార్చి 20 (సిరి న్యూస్ ):** తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకుని పరాభవ నామ సంవత్సరం ఆరంభాన్ని గుమ్మడిదల మండల ప్రజలు ఘనంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పారిశ్రామిక వాడతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఉగాది సంబరాలు గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఇళ్ల ముందు రంగవల్లులు (ముగ్గులు), మామిడి తోరణాలు, పూల మాల అలంకరణలతో ప్రతి ఇల్లు పండుగ శోభను సంతరించుకుంది. కుటుంబ సభ్యులు సంప్రదాయ వస్త్రధారణలో ఒకరికి ఒకరు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఉగాది పచ్చడి తయారు చేసి, ఆరు రుచులతో కూడిన జీవన సారాంశాన్ని ప్రతిబింబించే ఈ సంప్రదాయాన్ని భక్తిశ్రద్ధలతో పాటించారు. ఈ సందర్భంగా ప్రాంతంలోని దేవాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, భక్తులు భారీగా తరలి వచ్చి దర్శనాలు పొందారు. సాయంత్రం ఆలయాల్లో గ్రామ పురోహితులు పంచాంగ శ్రవణం నిర్వహించి, కొత్త సంవత్సరానికి సంబంధించిన గ్రహగతులు, రాశి ఫలాలు, వ్యవసాయం, వాణిజ్యం, వర్షపాతం వంటి అంశాలపై వివరించారు.

**కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ పంచాంగ శ్రవణం**

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన పంచాంగ శ్రవణ కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. పురోహితులు శంకర్ శర్మ ఆధ్వర్యంలో పరాభవ నామ సంవత్సరానికి సంబంధించిన రాశి ఫలాలను వివరంగా భక్తులకు తెలియజేశారు. ప్రజలు ఆసక్తిగా వినిపించి, కొత్త సంవత్సరంపై ఆశలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కె.వి నరసింహాచార్యులు, కేవీ రంగనాథ చార్యులు, మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, కౌన్సిలర్లు నరేందర్ రెడ్డి, కత్తుల రమేష్, గ్రామ పెద్దలు పడమటి లక్ష్మారెడ్డి, నరసింహారెడ్డి, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు కాళ్లకంటి రవీందర్ రెడ్డి, ఆకుల ఆంజనేయులు, టీవీ షాప్ రామ్ రెడ్డి, వెంకట్ రామిరెడ్డి, ఆకుల సత్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, బాజా భాస్కర్ గౌడ్, బాలరాజ్ యాదవ్, కావలి ఆనంద్ యాదవ్, కుంటి మల్లేష్, కంటి పెంటయ్య ముదిరాజ్, బక్క సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ నాయకులకు ఘన సన్మానం



**గుమ్మడిదల, మార్చి 20 (సిరి న్యూస్):** గుమ్మడిదల పురపాలక సంఘంలో చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లుగా ఎన్నుకోబడిన సందర్భంగా గుమ్మడిదల అయ్యప్ప సన్నిధానం సభ్యులు మున్సిపల్ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు నరేందర్ రెడ్డి, కత్తుల రమేష్‌లను పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య జరిగింది. అయ్యప్ప సన్నిధానం సభ్యులు మాట్లాడుతూ ప్రజల విశ్వాసంతో ఎన్నికైన ఈ నాయకులు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతూ గుమ్మడిదల పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పట్టణ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ నరేందర్ రెడ్డి కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సన్నిధానం గురుస్వాములు సంతోష్ కుమార్, సత్యనారాయణ, కావాలి ఆనంద్ యాదవ్, కిష్టా గౌడ్, రామకృష్ణ, మద్దెటి మల్లేష్ యాదవ్, కోటేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# రామాయంపేటలో 27న సీతారాముల కళ్యాణం

- అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

**రామాయంపేట, మార్చి 20 (సిరి న్యూస్ )** రామాయంపేట పట్టణంలోని పాండ చెరువు కట్టపై వెలసిన కళ్యాణ రామచంద్ర స్వామి దేవాలయంలో ఈ నెల 27న శుక్రవారం నాడు 22వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కూర్మాచలం సత్యనారాయణ, ఆలయ ప్రధాన కార్యదర్శి మధునాల స్వామి గౌడ్ తెలిపారు. త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో ఈ ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయన్నారు.బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన సీతారాముల వారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని ఈనెల 27 శుక్రవారం రోజున నిర్వహించనున్నట్లు వారు వివరించారు. ఉదయం 11:58 గంటలకు శాస్త్రోక్తంగా, వేద మంత్రోచ్ఛారణల మధ్య ఈ కళ్యాణ వేడుక అత్యంత కన్నుల పండువగా జరగనుందన్నారు. కళ్యాణ రామచంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలోని దత్తాత్రేయ మందిరం, దాసాంజనేయ స్వామి దేవాలయాల్లో కూడా ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వారు తెలిపారు.ఈ ఆధ్యాత్మిక వేడుకకు రామాయంపేట పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి, స్వామివారి కళ్యాణాన్ని తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు కోరారు.

## వీరభద్ర స్వామి ఆలయంలో ఉగాది వేడుకలు



**గుమ్మడిదల, మార్చి 20 ( సిరి న్యూస్ ):** గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో గురువారం ఉగాది పండుగ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగు నూతన సంవత్సరానికి ఆరంభమైన ఉగాది సందర్భంగా ఆలయంలో బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమాలు విశేషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించడంతో పాటు వరమడుగుట కార్యక్రమాన్ని భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించి, కొత్త సంవత్సర ఫలితాలను భక్తులకు తెలియజేశారు. అనంతరం ఉగాది పచ్చడిని భక్తులకు పంపిణీ చేశారు. అలాగే బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన ఘట్టమైన రథాన్ని యథాస్థానానికి తీసుకువచ్చి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి, ఆలయ సిబ్బంది సోమయ్య, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణుల మనోభావాలను కించపర్చవద్దు



**పెద్దశంకరంపేట, మార్చి 20, (సిరి న్యూస్):** బ్రాహ్మణుల మనోభావాలను కించపర్చేవిధంగా వ్యవహరించవద్దని మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రాయలగారి కృష్ణశర్మ అన్నారు. శుక్రవారం నాడు స్థానిక శివాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ బ్రాహ్మణులపై చేసిన వాఖ్యలు అర్థరహితమన్నారు. ఈ వాఖ్యలను బ్రాహ్మణ సంఘం ఖండిస్తుందన్నారు. ఎమ్మెల్యే సామెల్ బ్రాహ్మణులకు క్షమాపణ చెప్పాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో అర్చకసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడి చంద్రశేఖరశర్మ. సభ్యులు నాగరాజశర్మ. రాజేశ్వరరావు. సంతోష్ శర్మ. రంగన్న, సీతారాం, సంగమేశ్వరశర్మ, రాము, గిరిధరశర్మ, ప్రభాకర్ రావు తదితరులున్నారు.

# నమ్మకానికి న్యాయం చేస్తా కాంగ్రెస్ పార్టీ బలోపేతమే నా లక్ష్యం



- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా హనుమన్న గారి నరేందర్ రెడ్డి

**వెల్దుర్తి,మార్చి 20, (సిరి న్యూస్ ):** పార్టీ నమ్మకం - ప్రజల ఆశీర్వాదం బాధ్యతగా మారిన ఈ క్షణంలో, జిల్లా కాంగ్రెస్‌లో డిసిసి వైస్ ప్రెసిడెంట్‌గా వచ్చిన నియామకం కేవలం పదవి కాదు… ప్రజల కోసం మరింత కట్టుబడి పనిచేయాల్సిన ఒక ప్రతిజ్ఞగా మారింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి వైస్ ప్రెసిడెంట్‌గా తనను నియమించడం పట్ల హనుమన్న గారి నరేందర్ రెడ్డి అధిష్టానానికి కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ సందర్భాన్ని ఆయన కేవలం వ్యక్తిగత గౌరవంగా కాకుండా, పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి ప్రతిఫలంగా భావించారు. ఈ నియామకానికి సహకరించిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ , నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డిలకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. గుర్తించి ఇంత పెద్ద బాధ్యత అప్పగించడం తనకు మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. "పార్టీ ఇచ్చిన ఈ బాధ్యతను గౌరవంగా భావిస్తూ, కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తాను. ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తాను. పార్టీ బలోపేతమే నా ప్రధాన లక్ష్యం," అని స్పష్టం చేశారు. పార్టీ అభివృద్ధి, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సంస్థాగత బలపరచడం, యువతను ప్రోత్సహించడం, ప్రజలకు దగ్గరగా ఉండే రాజకీయాన్ని ఆచరణలో పెట్టడం తన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. అజాతశత్రువుగా పేరొందిన నరేందర్ రెడ్డి వెల్దుర్తి మండలంలోని అన్ని గ్రామాలలో ఇప్పటికే ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన నాయకుడు. ఇప్పుడు జిల్లా స్థాయిలో కూడా అదే నిబద్ధతతో ముందు కు సాగుతారని మండల పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ నియామకం ద్వారా పార్టీకి కొత్త ఉత్సాహం, కార్యకర్తలకు కొత్త ప్రేరణ లభిస్తుందని నాయకులు భావిస్తున్నారు. అంతే కాకుండా ఎల్లప్పుడూ మండల ప్రజలకు అత్యంత దగ్గరగా ఉంటూ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను అలాగే నిరుపేద ప్రజలకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందించడమే తన లక్ష్యమని ప్రతిసారి ప్రజలతో మమేకమై ఉంటారని మండల నాయకత్వం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీని బట్టి నరేందర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతుందనే నమ్మకం వ్యక్తమవుతోంది.

# ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలం



**సిద్దిపేట మార్చి 20 ( సిరి న్యూస్ )** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ, జిల్లా పార్టీ ఆదేశాల మేరకు సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షులు అన్నసరం సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో రూరల్ మండల రెవెన్యూ అధికారి కి వినతిపత్రం అంద చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి నదని రాష్ట్రంలో అర్హులైన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వడం లేదని, వికలాంగులకు, వితంతువులకు , వృద్ధులకు నూతన పెన్షన్లు మంజూరు చేయడం లేదని,ఎన్నికల సమయంలో అనేక ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆచరణలో విఫలమైందని వారన్నారు. రైతు పెట్టుబడి సాయం ఎకరాకు 6000 రూపాయలు వేస్తామని చెప్పి మూడు విడతల పైసలు ఎగ్గొట్టి రైతులను మోసం చేస్తోందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయలేదన్నారు. ముఖ్యంగా యువతకు జాబ్ కాలాండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య , వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదని . ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓట్లు వేసిన ప్రజలు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారన్నారు . మండలంలో రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు. రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని . అలాగే వృద్ధాప్య వితంతు పెన్షన్లు మండలంలో దరఖాస్తు చేసుకున్న అనేకమంది వృద్ధులు వికలాంగులు మరియు ఒంటరి మహిళలకు ఇప్పటికి పెన్షన్లు మంజూరు కాలేదు అర్హులైన అభ్యర్థుల అందరికి వెంటనే పెన్షన్లు అందించాలనివారు కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు దరఖాస్తులు సమర్పించి నప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని ఆ సమస్యల తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ మౌలిక సదుపాయాలు మరియు వీధిదీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలు సరైన విధంగా అందడం లేదు ఈ సమస్యల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని అలాగే ఆదాయం మరియు కుల ధృవీకరణ నివాస పత్రాలు జారీలో తీవ్ర జాప్యం జరుగుతుందని అనేక ప్రభుత్వ పథకాలకు ఈ పత్రాలే ప్రమాణికం కావడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. నిర్మిత సమయంలో ధృవీకరణ పత్రాలను జారీ చేసి అర్హులు నష్టపో కుండా చూడాలని సిద్దిపేట రూరల్ మండల పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో నారాయణరావు పేట మండల అధ్యక్షులు మెడికాయల శ్రీనివాస్ జిల్లా నాయకులు ముతునేని రాజు,పాపన గారి సురేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు గుర్రం త్రిలోచన్ రెడ్డి , బోయిని సురేష్, మండల నాయకులు గణేష్, వానికంత్ , సాయి కృష్ణ గౌడ్ పాల్గొన్నారు

## ఉగాది పరమార్థం



శిశిరం పిదప అరుదెంచును వాసంతం
వాసంతంలో వనప్రియపు మధుర గానం
మధుర గానముతో వచ్చును ఉగాది సంరంభం
ఉగాదితో తెలుగు వత్సరం ప్రారంభం
ఆధ్యాత్మికతతో త్రుంచు అహంకారం
వినయమే నీకు అలంకారం
ఇకపై సాగించు కొత్త జీవనం
అని తెలియజేయుచున్నది
శ్రీ పరాభవ నామ సంవత్సరం
షడ్రుచుల సమ్మేళనం
ఉగాది పచ్చడి ప్రత్యేకం కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించవలెనని అందించు సందేశంఆదాయ ఫలాల అదృష్ట సంఖ్యల పంచాంగ శ్రవణంతో పునీతం ఆపై పండితుల ఆశీర్వాదం ఓటమి మిగిల్చు చేదు అనుభవం గెలుపు తెచ్చును తీపి వసంతం ఇదే ఉగాది పర్వదిన పరమార్థం రచయిత కానుగు

**రాధిక భూపతి రాజు చైర్ పర్సన్**
**పురపాలక సంఘం. మెదక్**

# రంజాన్ తోఫా దుర్వినియోగం



**మెదక్ మార్చి, 20(సిరిన్యూస్)** మెదక్ పట్టణంలో రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వం అందించిన సీఎం గిఫ్ట్ ప్యాక్స్ దుర్వినియోగం జరిగిందని స్థానిక బిఆర్ఎస్ కౌన్సిలర్లు,నాయకులు అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ముస్లిం సోదరులకు చెందాల్సిన గిఫ్ట్ ప్యాక్స్‌ను సంబంధిత అధికారులు కాకుండా కొందరు ప్రైవేట్ వ్యక్తులు స్వాధీనం చేసుకుని, మస్జిద్ కమిటీలకు అందించకుండా దుర్వినియోగం చేసినట్లు వారు ఆరోపించారు.బీద ముస్లింలకు అందాల్సిన ఈ సహాయం వారికి చేరకుండా పోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ, బాధ్యులపై చర్యలు తీసుకుని గిఫ్ట్ ప్యాక్స్‌ను అర్హులకు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు,కౌన్సిలర్లు బట్టి ఉదయ్, సోహెల్, జుబేర్ అహ్మద్, గౌస్ ఖురేషి, దీపక్, నాయకులు మాయా మల్లేష్,నవీన్,బాలరాజు, ఫాజిల్, ఫరూక్ పాల్గొన్నారు.

## ఊర పిచ్చుకల రక్షణ కోసం చర్యలు చేపట్టాలి



**మాయంపేట, మార్చి 20 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం వద్ద శుక్రవారం ప్రపంచ ఊర పిచ్చుకల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విద్యాసాగర్ వివేకానంద విద్యాలయం విద్యార్థులకు ఊర పిచ్చుకల వల్ల జరిగే లాభాలను వివరించారు. సెల్ఫోన్ రేడియేషన్, అధిక ఉష్ణోగ్రతల వల్ల ఊర పిచ్చుకలు అంతరించిపోతున్నాయని, దీంతో ఎన్నో భూమిలో ఉన్న క్రిమి కీటకాలు పెరిగిపోవడం వల్ల రైతులకు నష్టం ఏర్పడుతుందని తెలిపారు. భూమిలో ఉన్న క్రిమి కీటకాలను తిని ఊర పిచ్చుకలు రైతులకు లాభం చేకూరుస్తాయని పేర్కొన్నారు. అంతరించిపోతున్న ఊర పిచ్చుకల రక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని ఊర పిచ్చుకల రక్షణ కోసం ప్రతి ఇంట్లో త్రాగునీరు ఏర్పాటు చేయాలని, ఊర పిచ్చుకలకు దాన అందించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గీత తోపాటు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముత్తంగి హిందూవాహిని ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ



**పటాన్ చెరు, మార్చి 20, (సిరి న్యూస్):** ముత్తంగి హిందూ వాహిని శాఖ ఆధ్వర్యంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమం గురువారం నాడు ముత్తంగి లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్ ఎచ్ 65 వద్ద ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు ఉగాది పచ్చడిని పంపిణీ చేసి పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా మెట్టు శ్రీధర్ మాట్లాడుతూ, ఉగాది పచ్చడి లోని షడ్రుచులు జీవితంలోని కష్ట సుఖాలకు ప్రతీకల ని, పండుగలు మనుషుల మధ్య సోదర భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. హిందూ వాహిని ముత్తంగి శాఖ ప్రతినిధి సాయి కిరణ్ ఆధ్వర్యంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. కేవలం పచ్చడి పంపిణీకే పరిమితం కాకుండా, ఎండ తీవ్రత దృష్ట్యా ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి రేపటి నుండి చలివేంద్రాన్ని కూడా ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. భారతదేశం ఎప్పుడూ లోక కల్యాణాన్ని ప్రపంచ శాంతిని కాంక్షిస్తుందని యుద్ధంలో నష్టపోయిన ఇరాన్ వంటి దేశాలకు మందులు సరఫరా చేసి తన దాతృత్వాన్ని చాటుకుందని ఆయన గుర్తు చేశారు. యువత పెద్ద ఎత్తున సామాజిక సేవా రంగంలోకి రావడం సమాజానికి శుభసూచకమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ యువజన సంఘాల ప్రతినిధులు శివ శంకర్, ప్రసాద్, స్థానిక యువకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర వార్షిక బడ్జెట్ 2026–27 సంక్షేమం



**సదాశివపేట. మార్చి20. (సిరిన్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సుమారు రూ. 3,24,234 కోట్ల మొత్తం వ్యయంతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని సంక్షేమం, ఆర్థిక పురోగతికి సమాన ప్రాధాన్యం ఇచ్చిన సమగ్ర ప్రణాళికగా నిలిచింది. రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 4,18,931కు చేరుకోవడం తెలంగాణ ఆర్థిక స్థిరత్వాన్ని, వృద్ధి సామర్థ్యాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తోంది. ఈ బడ్జెట్‌లో ఉద్యోగస్తుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వబడింది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు డిజిటల్ హెల్త్ కార్డు విధానం ప్రవేశపెట్టడం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఒక ముఖ్యమైన నిర్ణయం. అదేవిధంగా ఇన్సూరెన్స్ క్లెయిమ్ పరిమితిని పెంచడం ద్వారా ఉద్యోగుల భద్రతను మరింత బలోపేతం చేయడం జరిగింది. విద్యా రంగానికి ఈ బడ్జెట్‌లో విశేష ప్రాధాన్యం లభించింది. ఇంటర్మీడియట్ స్థాయి వరకు మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించడం, బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేయడం ద్వారా విద్యార్థులకు పోషకాహారం అందించడమే కాకుండా, పాఠశాల హాజరును పెంచే ప్రయత్నం కనిపిస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. వెల్ఫేర్ స్కూళ్లలో వంటగదుల ఆధునీకరణకు నిధులు కేటాయించడం కూడా ప్రశంసనీయం. వైద్య రంగంలో కూడా ఈ బడ్జెట్ కీలక చర్యలను ప్రతిపాదించింది. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని స్పష్టమవుతుంది. అదేవిధంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం సాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయాలకు నిధులు కేటాయించడం ఉన్నత విద్యాభివృద్ధికి దోహదం చేస్తుంది. మొత్తంగా ఈ బడ్జెట్‌ను పరిశీలించినప్పుడు సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం మరియు సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న ప్రజా అనుకూల బడ్జెట్‌గా ఇది నిలుస్తుంది. సంక్షేమ పథకాలతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా రాష్ట్రం స్థిరమైన వృద్ధి దిశగా ముందుకు సాగుతున్నది. సారాంశంగా ప్రజల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి, సమాన అవకాశాలు అనే మూడు ప్రధాన సూత్రాల ఆధారంగా రూపొందిన సమతుల్య బడ్జెట్‌గా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 2026-27 నిలిచింది.

# గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం



**దాశివపేట. మార్చి20.( సిరిన్యూస్)** సదాశివపేట మండలంలోని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు కృషి ద్వారా 5 గ్రామాలకు రూ.50 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సదాశివపేట మండలంలోని 5 గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా రూ. 50 లక్షలు మంజూరు అయ్యాయని మండల అధ్యక్షులు కరణం ఆదిత్య తెలిపారు. మంజూరైన ఈ నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభోత్సవం చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, గ్రామాభివృద్ధి బిజెపితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు రవి కుమార్ , లక్ష్మయ్య, ముత్తంగీ ఉమారాణి, సవ్వ ఉమాదేవి, అమృతమ్మ , వార్డు మెంబర్లు మరియు బీజేపీ వార్డు మెంబర్లు నామ హరీష్ , మల్లేశం, రవికృష్ణ, రాజు మండల ప్రధాన కార్యదర్శి , ఉక్కిస భరత్, జిల్లా నాయకులు సారా కృష్ణ, సత్యనారాయణ గౌడ్, జగన్నాథ్ రెడ్డి , మండల నాయకులు ఎం.శ్రీకాంత్, శ్రీకాంత్, శ్రీశైలం, సుభాన్, లక్ష్మణ్ , అంబదాస్, సుభాష్, ప్రసాద్, రమేష్, నాగరాజు, కాశీనాథ్, విద్యాసాగర్, ప్రశాంత్, దుర్గరాజ్, అనిల్, కుమార్, శ్రీకాంత్, ఆనంద్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వేణు ముత్కనీ, రమేష్, సాకేత్, బన్నీ , గ్రామాల వార్డు మెంబర్లు కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ప్రత్యేక సమావేశం




**పటాన్ చెరు, మార్చి 20, (సిరి న్యూస్);** *తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రానున్న శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల నిర్వహణపై పటాన్ చెరు డివిజన్ పరిధిలోని శ్రీ కోదండ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక సమావేశం ఘనంగా నిర్వహించబడింది. సమావేశంలో మాద్రి పృథ్వీరాజ్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి పాల్గొని, ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తన మద్దతు తెలియజేశారు. ప్రతి ఏటా సంప్రదాయబద్ధంగా నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణ ఉత్సవాలు ఈ సంవత్సరం కూడా ఘనంగా జరపాలని వేద పండితులు, పట్టణ కుల సంఘాల పెద్దల తో చర్చించి ఈ నెల 25 వ తేదీ నుండి 29 వ తేదీ వరకు ఉత్సవాల తేదీలు ఖరారు చేశారు. ఈ సందర్భంగా వేద పండితుల చేత శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను శాస్త్రోక్తంగా రచింప జేశారు. అనంతరం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాద్రి పృథ్వీరాజ్ ఇతర నాయకులు ప్రజలందరికీ శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, వంగరి అశోక్, రాజు, రాము, టింకు మామ, మల్లేష్, పటాన్ చెరు పట్టణ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో తపస్ కార్యవర్గ సమావేశం



**పెద్ద శంకరం పేట, మార్చి 20, (సిరి న్యూస్):** పెద్ద శంకరంపేట మండల తపస్ కార్యవర్గ సమావేశము శుక్రవారం నాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. తపస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సత్య కుమార్, పర్స ప్రవీణ్ లు ఎన్నికయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జరి రవి సమక్షంలో మండల కమిటీని శుక్రవారం నాడు ప్రకటించారు మండల గౌరవ అధ్యక్షులుగా కాన్షీరామ్ జాదవ్ ఉపాధ్యక్షులుగా ఎన్ సచిన్ కుమార్, కోశాధికారిగా ఎన్ లక్ష్మణ్ కార్యదర్శులుగా కే. సాయికుమార్, పీ. ఉదయ్ కుమార్, కె గంగాధర్, బి శ్రీనివాస్, ఎం. శివకృష్ణ మహిళ కార్యదర్శులుగా యూ పీ ఎస్ .కోలపల్లి కి చెందిన అనురాధ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద శంకరంపేట కు చెందిన సంపూర్ణ, మహాత్మా జ్యోతి బా పూలే స్కూల్ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రతిభ లు ఏకగ్రీవంగా ఎంపికైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు రవి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డీ ఏ, పి ఆర్ సి, లను వెంటనే ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రంజాన్ సందడి



**సదాశివపేట. మార్చి20. (సిరిన్యూస్)** ముస్లింలకు అతి పవిత్రమైన రంజాన్ పండుగ శనివారం కావడంతో శుక్రవారం నాడు సదాశివపేటలోని శాస్త్రి రోడ్డు, సుభాష్ రోడ్డు, తిలక్ రోడ్డు, గాంధీ చౌక్ రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. బ్యాంగిల్స్ స్టోర్స్, క్లాత్ స్టోర్స్, వివిధ దుకాణాలలో కొనుగోలుదారులతో వ్యాపారస్తులు బిజీ బిజీగా ఉండటం జరిగింది. ఏ వన్ బ్యాంగిల్స్ స్టోర్ వ్యాపారస్తులు అబ్దుల్ వహాబ్, అబ్దుల్ రెహ్మాన్ లు మాట్లాడుతూ గత రంజాన్ సీజన్ కంటే ఈ రంజాన్ లో వ్యాపారాలు మెరుగుపడ్డాయి అన్నారు.